## అన్నదాన పథకానికి వితరణ

భద్రాచలం, మే 18: భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన పథకానికి సత్తుపల్లి మండలం రేచర్ల గ్రామానికి చెందిన కొప్పుల రాఘవరెడ్డి, సత్యవతి దంపతులు రూ.1,01,116 వితరణ అందజేశారు. శనివారం ఆలయంలో ప్రత్యేకపూజలు చేసి దేవస్థానం అధికారి లింగాల సాయిబాబాకు చెక్కును అందజేశారు.

## రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం


పట్టభద్రుడిని ఓటు అభ్యర్థిస్తున్న నాయకులు

జూలూరుపాడు, మే 18: పట్టభద్రుల ఎమ్మెల్సీ బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు శనివారం జూలూరుపాడులో ప్రచారం చేశారు. పట్టభద్రులను కలిసి ఓట్లు అభ్యర్థించారు. లకావత్ గిరిబాబు, యల్లంకి సత్యనారాయణ, యదళ్లపల్లి వీరభద్రం, చావా వెంకటరామారావు, భూక్యా సేవ, దుద్ధుకూరి కృష్ణప్రసాద్, ప్రకాష్, కొడెం సీతాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందేల స్థావరంపై దాడి

అశ్వారావుపేట, మే 17: మండలంలోని ఖమ్మంపాడు గ్రామ సమీపంలో కోడి పందేల స్థావరంపై ఎస్సై శివరామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు శనివారం దాడి చేశారు. రూ.23వేలు, రెండు ద్విచక్ర వాహనాలు, రెండు కోడి పుంజులను స్వాధీన పర్చుకున్నారు. ఐదుగురిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు.

## బదిలీలు, ఉద్యోగోన్నతులను పూర్తి చేయాలి

భద్రాద్రి కొత్తగూడెం, మే 18 (నమస్తే తెలంగాణ): ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతులను ప్రస్తుత వేసవి సెలవుల్లోనే పూర్తిచేయాలని యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన శనివారం స్థానిక టీచర్స్ భవన్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. విద్యాశాఖ కమిషనర్ నిర్లక్ష్యం కారణంగానే ఉద్యోగోన్నతుల్లో ప్రతిష్టంభన ఏర్పడిందని, అనేకానేక సమస్యలు పేరుకుపోయాయని ఆరోపించారు. జిల్లా అధ్యక్షుడు కిషోర్ సింగ్, నాయకులు బి.రాజు, ఎన్.కృష్ణ, వెంకటేశ్వర్లు, రాజయ్య, భిక్కు, శంకర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

చంద్రుగొండ, మే 18: మండలంలోని తిప్పనపల్లి పంచాయతీ మహ్మద్‌నగర్ గ్రామంలో ఎస్కె బడేసాబ్‌కు చెందిన పూరిల్లు శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఇది జరిగినప్పుడు ఆ ఇంట్లో ఎవ్వరూ లేరు. చుట్టుపక్కల వారు వచ్చి మంటలను ఆర్పే లోపే ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇంట్లోని సామాన్లు, బియ్యం, నిత్యావసర సరుకులు, దుస్తులతోపాటు రూ.20వేలు కాలిపోయినట్లు బాధితుడు బడేసాబ్ తెలిపాడు.

## 'ఒత్తిడి కారణంగానే ఎస్ఈ మృతి'

కొత్తగూడెం సింగరేణి/రామవరం, మే 18: పని ఒత్తిడి, విజిలెన్స్ విచారణ కారణంగానే ఎస్‌టీపీపీ ఇంజినీర్(ఈఅండ్ఎం) ఎస్ఈ కిరీటి మృతిచెందారని సింగరేణి కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు చెప్పారు. దీనిపై విచారణ జరిపించాలని కోరుతూ వారు శనివారం సీఎండీ బలరాంకు వినతిపత్రం ఇచ్చారు.

## కిరీటి మృతిపై విచారణ జరిపించాలి

మణుగూరు టౌన్, మే 18 : సింగరేణి ఎస్‌టీపీపీ ఇంజినీర్ కిరిటీ మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్(సీఎంఓఏఐ) సింగరేణి ఆధ్వర్యంలో ఏరియా జీఎం దుర్గం రాంచందర్‌కు సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్ నాయకత్వంలో శనివారం వినతిపత్రం అందజేశారు. అధికారులు శ్యాంసుందర్, నర్సిరెడ్డి, శ్రీనివాసచారి, వీరబద్రయ్య, దండమూడి రాంబాబు, రమణారెడ్డి, మదార్ సాహేబ్, కోడి కృష్ణమూర్తి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఐక్యంగా ముందుకు సాగుదాం..

అశ్వారావుపేట, మే 18: మున్నూరు కాపులంతా తమ అభ్యున్నతి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్ పిలుపునిచ్చారు. మున్నూరు కాపు చైతన్య యాత్రలో భాగంగా ఆయన శనివారం అశ్వారావుపేట వచ్చారు. కాపులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ.. మున్నూరు కాపు సంక్షేమ భవనానికి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్‌లోని కోకాపేటలో ఐదెకరాల భూమితోపాటు రూ.5 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. అదనంగా మరో రూ.20 కోట్లు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చైతన్య యాత్ర గోడ పత్రికను ఆవిష్కరించారు, నాయకులు వాసాల వెంకటేశ్వర్ పటేల్, ఆది కోటేశ్వరరావు, బండ్ల వెంకట్, వల్లాల ప్రసాద్, కోళ్ళ నర్సయ్య, ఎం.సత్యనారాయణ, ఎల్.నరసింహారావు, యూఎస్ ప్రకాశ్‌రావు, చిన్నంశెట్టి సత్యనారాయణ, తాడేపల్లి రవి, మద్దాల నాగేశ్వరరావు, పసుపులేటి ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All

★ప్రముఖ కంపెనీ BERAR FINANCE లో Recovery Agents మణుగూరు, కొత్తగూడెం బ్రాంచీలలో పనిచేయుటకు కావలెను. అర్హత : డిగ్రీ, అనుభవం : 2 వీలర్ రంగంలో Recovery/ Collection చేసిన అనుభవం కలవానరికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి గలవారు సంప్రదించగలరు. సెల్ :8010904737 (Whatsapp)
KMM

నిరుద్యోగులకు సువర్ణావకాశం

★Training and Placements ...
BPO మరియు Software Companies లో నిష్ణాతులైన 15 సం|| ల అనుభవం కలిగిన ఫ్యాకల్టీ చేత ట్రైనింగ్ ఇచ్చి ప్లేస్మెంట్ చూపించబడును. వివరాలకు సంప్రదించండి ||. 7731948028
KMM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ



నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616


యంత్రంతో తొలగించిన తిరుమాను చెట్టు


పోడు భూమిలో తొలగించిన పాల చెట్టు.


గిరిజనేతరుడు నేలకూల్చిన నల్ల మద్ది చెట్టు

# హరితం.. హతం

అశ్వారావుపేట, మే 18: హరితాన్ని హతం చేశాడు. భారీ వృక్షాలను నిలువునా నేలకూల్చాడు. అశ్వారావుపేట మండలంలోని గుమ్మడవల్లి ఫారెస్ట్ బీట్‌లో ఏం జరిగిందో చూద్దాం. ఇక్కడి అటవీ ప్రాంతంలో కొందరు గిరిజనులు పోడు వ్యవసాయం చేస్తున్నారు. వారిలో ఒక గిరిజన మహిళా రైతుకు డబ్బు అవసరమైంది. తనకు చెందిన పోడు భూమిని, తన గ్రామానికే చెందిన గిరిజనేతరుడికి కౌలుకు ఇచ్చింది. ఆ పోడు భూమిలోని వివిధ రకాల భారీ వృక్షాలు ఉన్నాయి. అతడు మూడు రోజుల కిందట ఆ పోడు భూమిలోగల భారీ వృక్షాలను యంత్రాలతో కోయించాడు. తమ హరిత సంపదను కళ్లెదుటే ఇలా హరిస్తుంటే చూసి తట్టుకోలేని, సహించలేని స్థానికులు కొందరు.. అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫారెస్ట్ సెక్షన్ సిబ్బంది శనివారం వచ్చారు. చెట్లను నరికించిన ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. సుమారు 20కి పైగా నల్లమద్ది, పాల, తిరుమాను తదితర జాతులకు చెందిన భారీ వృక్షాలను నేలమట్టం చేసినట్లు గుర్తించారు. వీటి కొలతలు సహా సమగ్ర వివరాలు సేకరించారు.

**మనోడేలే.. వదిలేయండి..**

ఇలా వివరాలు సేకరిస్తున్న అటవీ సిబ్బంది వద్దకు ఓ కాంగ్రెస్ నాయకుడు వచ్చాడని అక్కడి స్థానికులు చెప్పారు. 'ఆ గిరిజనేతరుడు మనోడే' నని, వదిలేయాలని 'రాజకీయం' సాగించాడు. విలువైన అన్ని చెట్లను నరికించిన ఆ గిరిజనేతరుడికి అటవీ సిబ్బంది కేవలం రూ.15వేల జరిమానాతో సరిపెట్టారు. నేలకూల్చిన ఆ భారీ వృక్షాల కలపను పాల్వంచ తరలించేలా 'ఒప్పందం' కుదుర్చుకున్నారు(ట).

**మమ్మల్ని నిలువునా చంపడమేమిటి..!?**
**మేం చేసిన పాపమేమిటి..?**

*మీకు చల్లటి నీడను ఇవ్వడమా-*
*అని, 'నల్లమద్ది'.. నిలదీస్తున్నది*

**మీకు ప్రాణ వాయువును అందించడమా-**
**అని, 'పాల' ప్రశ్నిస్తున్నది**

**ఇది.. వృక్ష విలాపం..!**
**ఇది.. హరిత ఆగ్రహం..!!**

**యావత్ మానవాళికి 'వాయువు'(గాలి)ను ఇచ్చి.**
**'ఆయువు'(ఊపిరి) పోస్తున్న వృక్ష జాతికి**
**మాట్లాడగలిగే శక్తే ఉంటే..**

**ఇలాగే నిలదీసేదేమో..**
**ఇలాగే ప్రశ్నించేదేమో..**
**ఇలాగే విలపించేదేమో..**
**ఇలాగే ఆగ్రహించేదేమో..!!!**

**ఈ ప్రశ్నలకు బదులేది..?**

కాంగ్రెస్ నాయకుడు రాజకీయం చేశారని, అటవీ సిబ్బంది కేవలం జరిమానాతోనే సరిపుచ్చారని తెలుసుకున్న స్థానికులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అటవీ ప్రాంతం నుంచి సామాన్యులు పూచిక పుల్లలను తీసుకెళ్లినా కూడా చట్టాలు–సెక్షన్లు–కేసులు–శిక్షల పేరుతో వేధించే–వెంటాడే అటవీ సిబ్బంది.. ఏకంగా పదుల సంఖ్యలో భారీ వృక్షాలను నేలకూలిస్తే ఎందుకు ఊరుకుంటున్నారని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ''మేము మా పొట్ట కూటి కోసం పోడు కొడితే కన్నెర్ర చేస్తున్న అటవీ అధికారులు.. ఈ గిరిజనేతరుడిని ఎందుకు తేలిగ్గా వదిలేస్తున్నారు..? లక్షల విలువైన అన్ని చెట్లను నరికితే.. కేవలం స్వల్ప జరిమానాతో వదిలేస్తారా..? అధికార పార్టీ అండతో ఏం చేసినా చెల్లుబాటు అవుతుందా..?'' అని ప్రశ్నిస్తున్నారు.

**ఔనట.. నరికారట..**

చెట్ల తొలగింపుపై ఫారెస్ట్ రేంజర్ మురళిని 'నమస్తే తెలంగాణ' వివరణ కోరింది. దీనికి ఆయన ''పోడు భూమిలోని చెట్లను తొలగించిన విషయాన్ని మా సిబ్బంది నా దృష్టికి తీసుకొచ్చారు. పూర్తి వివరాలతో, చెట్ల కొలతలతో నివేదిక ఇవ్వాలని ఆదేశించాను'' అని చెప్పారు.

## 22 నుంచి పర్సా శత జయంతి ఉత్సవాలు

కొత్తగూడెం అర్బన్, మే 18: కార్మికోద్యమ నిర్మాత, స్వాతంత్ర్య సమరయోధుడు, పాల్వంచ మాజీ ఎమ్మెల్యే సీఐటీయూ ఉమ్మడి రాష్ట్ర తొలి అధ్యక్షుడు పర్సా సత్యనారాయణ శత జయంతి ఉత్సవాల ముగింపు సభను కార్మికులంతా విజయవంతం చేయాలని జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు పిలుపునిచ్చారు. సీఐటీయూ స్థానిక కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 22 నుంచి జూన్ 2వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా సభలు, సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈ నెల 31, జూన్ 1 తేదీల్లో కొత్తగూడెం క్లబ్‌లో శత జయంతి ఉత్సవాలు ముగింపు సభ ఉంటుందని చెప్పారు. నాయకులు బి.మధు, ఏజే రమేష్, బ్రహ్మాచారి, పద్మ, వీరన్న, సత్య, దొడ్డా రవి, భూక్యా రమేష్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలి

సారపాక, మే 18 : ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో గళమెత్తారు. జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బూర్గంపహాడ్ నుంచి ఆమె మాట్లాడారు. సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. దోమలు అధికంగా ఉండే ప్రాంతాల్లో ఫాగింగ్, వైద్యశిబిరాల ఏర్పాటు, మలేరియా బాల్స్‌వేయడం, స్ప్రేయింగ్ వంటి చర్యలు తీసుకోవాలన్నారు. పల్లెల్లో పారిశుధ్యం లోపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

## 'దంత సమస్యలను పరిష్కరించుకోవాలి'

భద్రాచలం, మే 18: హెల్త్‌కార్డు ఉన్న విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు దంత సమస్యలను పరిష్కరించుకోవాలని, ఖమ్మంలోని పరుచూరి డెంటల్ హాస్పటల్ అధినేత డాక్టర్ పరుచూరి వెంకటేశ్వరరావు వైద్యసేవలు అమోఘమని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం వారి సంఘ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘ సభ్యులు కేవీఎల్వీ ప్రసాద్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## అదనపు పౌర సంబంధాల అధికారిగా జీవీ రమణ

భద్రాచలం, మే 18: భద్రాచలం ఐటీడీఏలో అదనపు పౌర సంబంధాల అధికారిగా పూర్తి అదనపు బాధ్యతలను జీవీ రమణకు అప్పగిస్తూ పౌర సంబంధాల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా పౌర సంబంధాల అధికారి శీలం శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జీవీ రమణ 1991లో ఆదిలాబాద్‌లోని జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఉద్యోగంలో చేరారని, అప్పటినుంచి వివిధ హోదాల్లో, వివిధ ప్రాంతాల్లో పని చేశారన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

ఇల్లెందు రూరల్, మే 18: ఇల్లెందు పట్టణం, మండలంలోని వివిధ ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ రాము ఒక ప్రకటనలో తెలిపారు. సుభాష్‌నగర్, సుదిమల్ల, పూబెల్లి, బొజ్జాయిగూడెం, రాఘబోయిన గూడెం, రొంపేడు, మొండితోగు, మిట్టపల్లి, పూసపల్లి, కళాంజలి థియేటర్ ఏరియా, బుగ్గవాగు బ్రిడ్జి, ఆర్అండ్ఆర్ కాలనీ తదితర ఏరియాల్లో ఉదయం 7.00 నుంచి 10.00 గంటల వరకు సరఫరా ఉండదని వివరించారు.

## కలుపు మందు తాగిన మహిళ మృతి

పాల్వంచ రూరల్, మే 18: మతి స్థిమితం లేని మడకం కోచి(34) మృతిచెందింది. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని దంతెలబోర శివారు ఎర్రబోరుకు చెందిన కోచి-కాశయ్య దంపతులు నిరుపేద కూలీలు. అప్పుడప్పుడు మతి స్థిమితం కోల్పోతున్న కోచి, తమ ఇంటిలో ఉన్న గడ్డి మందును శుక్రవారం రాత్రి తాగింది. అపస్మారక స్థితికి చేరిన ఆమెను కొద్దిసేపటి తర్వాత భర్త గమనించి, పాల్వంచ ప్రభుత్వాసుపత్రికి తరలించాడు. ఆమె అక్కడే అదే రోజు రాత్రి మృతిచెందింది. భర్త ఫిర్యాదుతో రూరల్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు.

# ఎదురుకాల్పుల్లో మావోయిస్టు హతం

**ఆయుధాలు, వస్తు సామగ్రి స్వాధీనం**

**వివరాలు వెల్లడించిన బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పాటిలింగం**

కొత్తగూడెం క్రైం, మే 18: మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఓ మావోయిస్టు మృతిచెందాడు. ఈ ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా ఎరబొర–పోలంపల్లి అటవీ ప్రాంతంలో శనివారం చోటు చేసుకుంది. వివరాలను బస్తర్ రేంజ్ ఐజీ సుందర్ రాజ్ పాటిలింగం మీడియాకు వెల్లడించారు. ఎరబొర–పోలంపల్లి అటవీ ప్రాంతాల్లో కొంటా ఏరియా కమిటీ ఇంఛార్జ్, ఏరియా కమాండ్ ఇన్ చీఫ్, మిలీషియా కమాండ్ ఇన్ చీఫ్ సోడి గజేంద్ర, దూరే కోసి, దూధీ హంగాలతో పాటు సుమారు 20 మంది మావోయిస్టులు సంచరిస్తున్నట్లు పోలీస్ అధికారులకు సమాచారం అందింది. దీంతో ఆయా ప్రాంతాల్లో సీఆర్‌పీఎఫ్, జిల్లా పోలీస్ బలగాలు శుక్రవారం సాయంత్రం నుంచి తనిఖీలు ముమ్మరం చేశాయి. ఈ క్రమంలో శనివారం ఉదయం బంజారాపార అటవీ ప్రాంతంలో మావోయిస్టులు తారసపడి జవాన్లపైకి కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన జవాన్లు ఎదురు కాల్పులకు దిగారు. ఇరువర్గాల మధ్య సుమారు 25 నిమిషాలపాటు కాల్పులు జరిగాయి. జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే అటవీ మార్గం మీదుగా పారిపోయారు. అనంతరం జవాన్లు ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా.. ఓ మావోయిస్టు మృతదేహంతోపాటు ఒక తుపాకి, పిస్టల్‌తోపాటు పేలుడు పదార్థాలు, ఇతరత్రా ఆయుధ, వస్తు సామగ్రి లభించినట్లు ఐజీ వెల్లడించారు. మృతి చెందిన మావోయిస్టు.. సుక్మా జిల్లా పోలంపల్లి ఠాణా పరిధిలోని స్కూల్‌పారా–ఆర్లంపల్లి నివాసి దూధీ హంగా(35)గా పోలీసులు గుర్తించారు. ఇతడిపై ప్రభుత్వం రూ.లక్ష రివార్డు ప్రకటించగా.. జిల్లా ఎస్పీ రూ.10 వేల నగదు రివార్డు ప్రకటించారు. మృతుడు హంగాపై గతంలో పలు ఘటనల్లో దోర్నపాల్ పోలీస్‌స్టేషన్‌లో 4 కేసులు, పోలంపల్లి పోలీస్‌స్టేషన్‌లో 11 కేసులు, భేజీ పోలీస్‌స్టేషన్‌లో ఒక కేసు ఉన్నట్లు పోలీస్ అధికారులు ధ్రువీకరించారు. బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ పాటిలింగం ఆదేశాల మేరకు దంతేవాడ రేంజ్ డీఐజీ కమలోచన్ కశ్యప్, సీఆర్‌పీఎఫ్ కొంటా రేంజ్ డీఐజీ సునీత్‌కుమార్ రాయ్, సీఆర్‌పీఎఫ్ సుక్మా రేంజ్ డీఐజీ అరవింద్ రాయ్, సుక్మా ఎస్పీ కిరణ్ చౌహాన్‌ల నేతృత్వంలో ఈ ఆపరేషన్ జరిగింది.

# ఎప్‌సెట్ ఫలితాల్లో ప్రైవేట్ కళాశాలల సత్తా

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 18: తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో ఖమ్మంలోని ప్రైవేట్ కళాశాలలు సత్తాచాటాయి. రాష్ట్ర ఉన్నతాధికారులు శనివారం విడుదల చేసిన ఈ ఫలితాల్లో తమ తమ కళాశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రకటించాయి. అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయా యాజమాన్యాల బాధ్యులు అభినందించారు.

### శ్రీచైతన్య ప్రభంజనం..


ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో శ్రీచైతన్య చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య

ఎప్‌సెట్‌లో తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారని శ్రీచైతన్య కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. తమ విద్యార్థులు సాయిదినేశ్‌రెడ్డి-188, అక్షయ్‌రెడ్డి-215, తుషార్‌చౌదరి-297, వర్షిత్ కౌండిన్య-321, శ్రీరామ్‌తేజ-348, నవదీప్ కిరణ్-351, సాత్విక్-387, మణిదీప్-423, శ్రీసాత్విక్-457, సింధు-481వ ర్యాంకులతో రాణించినట్లు చెప్పారు. వీరితోపాటు 500లోపు 10 ర్యాంకులు, వెయ్యిలోపు 18 ర్యాంకులు, 2 వేల లోపు 28 ర్యాంకులను తమ విద్యార్థులు సాధించినట్లు వివరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ సాయిగీతిక, డీజీఎం చేతన్ మాథుర్, డీన్ వర్మ, ఏజీఎంలు చిట్టూరి బ్రహ్మం, ప్రకాశ్, గోపాలకృష్ణ, ప్రిన్సిపాళ్లు అభినందించారు.

### రెజొనెన్స్ అద్భుత ప్రతిభ

చారు. ఖమ్మంలో ఏ కళాశాల కూడా సాధించని విజయాన్ని తమ విద్యార్థులు సాధించినట్లు చెప్పారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్ విభాగాల్లో తమ కళాశాల నుంచి 550 మంది హాజరుకాగా 10వేల లోపు ర్యాంకులతో 86 మంది సత్తాచాటినట్లు చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తీక్, డైరెక్టర్ గోపీచంద్, ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు అభినందించారు.


ర్యాంకులు సాధించిన విద్యార్థులతో రెజొనెన్స్ డైరెక్టర్లు నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు

ఎప్‌సెట్ ఫలితాల్లో తమ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్లు రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు తెలిపారు. ఇంజినీరింగ్ విభాగంలో కిరణ్‌కుమార్‌రెడ్డి 1541, సాయిశ్రీహర్ష-2205, యశ్వంత్-3699, జాహ్నవి రాధ-3748, అంకుష్ వర్మ-4413, అగ్రికల్చర్ విభాగంలో బీ.చంద్రికాలక్ష్మి-601, గాదె హారిక-2543, లిఖిత-4527, సాయిప్రగ్న్య-7777వ ర్యాంకులతో సత్తా చాటినట్లు వివరించారు. మరో 100 మంది విద్యార్థులు 20 వేల లోపు ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. ఐఐటీ, నీట్, ఎప్‌సెట్ వంటి పోటీ పరీక్షల్లో ఘన విజయం సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాళ్లు సతీశ్, భాస్కర్‌రెడ్డి అభినందించారు.

### హార్వెస్ట్ అగ్రపథం

వంశీ-862, స్వాతి-1260, గీతిక-1352, ఇందు-4158, మెహెక్ తబస్సుమ్-4380, ప్రవల్లిక-5327, లక్ష్మి-5788, కోమలి-6686వ ర్యాంకులు సాధించినట్లు వివరించారు. 20 మందికిపైగా విద్యార్థులు 10 వేల లోపు ర్యాంకులతో సత్తా చాటినట్లు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీశ్, మాచవరపు కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రాంచందర్‌రావు, ఇన్‌చార్జి వంశీకృష్ణ, ఏవో నిరంజన్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.


ప్రతిభ చూపిన విద్యార్థులతో హార్వెస్ట్ కరస్పాండెంట్ రవిమారుత్

తెలంగాణ ఎప్‌సెట్‌లో ఫలితాల్లో తమ విద్యాసంస్థల విద్యార్థులు అగ్రపథంలో నిలిచినట్లు హార్వెస్ట్ విద్యాసంస్థల అధినేత పోపూరి రవి మారుత్ తెలిపారు. ఎంపీసీ విభాగంలో కే.ప్రణయ్‌సంజన్-684వ ర్యాంకు, చిన్మయి-695, జస్వంత్-723, రాజ్‌వర్ధన్-900, అనీశ్-1156, సాయిసంజయ్-1197, విష్ణుతేజ-1483 ర్యాంకులు, బైపీసీ విభాగంలో ప్రియతమ్-371, గోకుల్‌కిశోర్‌రెడ్డి-882, నవదీప్-984, హేమసాయి-1234వ ర్యాంకులు సాధించినట్లు వివరించారు. 24 మంది విద్యార్థులు 5 వేల లోపు ర్యాంకులు, 36 మంది 10 వేల లోపు, 54 మంది 20 వేల లోపు ర్యాంకులు సాధించినట్లు వివరించారు. క్రమశిక్షణాయుత ప్రణాళిక, నిరంతరం పర్యవేక్షణ, ప్రోత్సాహంతోనే ఇంతటి విజయం సాధించామని అన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను విద్యాసంస్థల ప్రిన్సిపాల్ రామసహాయం పార్వతిరెడ్డి అభినందించారు.

### న్యూవిజన్ అగ్రస్థానం..


సత్తా చాటిన విద్యార్థులతో న్యూవిజన్ చైర్మన్ ప్రసాద్

ఎప్‌సెట్ ఫలితాల్లో తమ విద్యార్థులు మరోసారి జయకేతనం ఎగురవేసినట్లు న్యూవిజన్ విద్యాసంస్థల అధినేత చుంచు గోపాలకృష్ణ ప్రసాద్ తెలిపారు. తమ కళాశాల విద్యార్థి మహశ్వి-102వ ర్యాంకు, శ్రీరామ్-157, రుషిందర్‌రెడ్డి-231, కే.వర్షిత్-245, ఎం.నితిశ్‌కుమార్-409, సుష్మిత-465, సాయి లిఖిత్-492, రిదాసమ్రాన్-563, రేవంత్-625, పవన్‌కుమార్-739, గోవర్ధన్‌సాయి-853, ప్రభంజన్ జాదవ్ -883వ ర్యాంకులతో సత్తా చాటినట్లు వివరిం

### కృష్ణవేణి విజయఢంకా..


ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో కృష్ణవేణి కళాశాల చైర్మన్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు

తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో తమ విద్యార్థులు విజయఢంకా మోగించారని కృష్ణవేణి కళాశాల కళాశాల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. తమ విద్యార్థులు ఎన్.భరత్‌తేజ-162, భరత్

### 'లిటిల్‌ఫ్లవర్స్' ప్రభంజనం


విద్యార్థులతో కళాశాల డైరెక్టర్ మాగంటి రమేశ్‌బాబు

భద్రాచలం, మే 18 : ఎంసెట్ ఫలితాల్లో భద్రాచలం పట్టణంలోని లిటిల్‌ఫ్లవర్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారని కళాశాల డైరెక్టర్ మాగంటి రమేశ్‌బాబు తెలిపారు. మోడం మేఘన 3,831వ ర్యాంకు సాధించి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచిందన్నారు. అలాగే చలపాక వాసుదేవ మణిదీప్‌కుమార్ 6,352వ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులకు లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో డైరెక్టర్లు మాగంటి ప్రసాద్‌బాబు, రమేశ్‌బాబు మెమోంటోలు అందజేసి సత్కరించారు.

## దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, మే 18: 2024–25 విద్యా సంవత్సరంలో విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు జాతీయ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం(ఎన్ఓఎస్)కు ఆన్‌లైన్‌లో గిరిజన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన గిరిజన విద్యార్థులు ఈ నెల 31వ తేదీ వరకు overses.tribal.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## గంజాయి లభ్యం

సారపాక, మే 18: ద్విచక్ర వాహనదారుడి నుంచి పోలీసులు శనివారం గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకెళ్తే.. భద్రాచలం వైపు నుంచి ముగ్గురు వ్యక్తులు ద్విచక్రవాహనంపై అతివేగంగా వస్తూ సారపాక ప్రధానసెంటర్‌లో మరో రెండు ద్విచక్రవాహనాలను ఢీకొట్టారు. దీంతో వాహనాలు కిందపడడంతో భద్రాచలం వైపు నుంచి వస్తున్న వాహనంలో గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. సుమారు రెండు కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

## సారా స్వాధీనం

కరకగూడెం, మే 18: మండలంలోని కల్వలనాగారం సమీప అటవీ ప్రాంతంలో గుడుంబా స్థావరాలపై ఎస్ఐ రాజేందర్ తన సిబ్బందితో కలిసి శనివారం దాడులు నిర్వహించారు. 10లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని బెల్లంపానకాన్ని ధ్వంసం చేశారు. పోలీసులను చూసి సారా తయారీదారులు పారిపోయారు.

## సెల్‌ఫోన్లు అందజేత

ఆళ్ళపల్లి, మే 18: పోగుట్టుకున్న ఫోన్లను పోలీసులు గుర్తించి తిరిగి వారికి అందజేశారు. వివరాల్లోకెళ్తే.. చంద్రాపురానికి చెందిన శివకుమార్, ఆళ్ళపల్లి గ్రామానికి చెందిన జహీర్ ఇద్దరు యువకులు ఇటీవల సెల్‌ఫోన్లు పోగొట్టుకుని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై రతీశ్ కేసు నమోదు చేసి సీఈఐఆర్ పోర్టల్ టెక్నాలజీని ఉపయోగించి పోయిన ఫోన్లను పట్టుకుని శనివారం యువకులకు అందజేశారు.